తే : 24.01.2020

మదింపు : తెలుగు - 2

# ప్రగతి సాధన మదింపు
# పరీక్ష 2019-20

సమయం : 8.45 - 10.00

గరిష్ఠ మార్కులు : 25 మా

---

**క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థము రాయుము** **4 మార్కులు**

1. నీరము తప్తలోహమున నిల్చి యనామకమై నశించు నా
   నీరమె ముత్యమట్లు నళినీదళ సంస్థితమై తనర్చు నా
   నీరమె శుక్తిలోబడి మణిత్వము గాంచు సమంచిత ప్రభన్
   పౌరుష వృత్తులిట్లధము మధ్యము నుత్తము గొల్చువారికిన్

(లేదా)

   వేదపురాణశాస్త్ర పదవీ నదవీయసియైన పెద్దము
   త్తైదువ కాశికా నగర హాటక పీఠ శిఖాధిరూఢయ
   య్యాదిమ శక్తి, సంయమివరా! యిటురమ్మని పిల్చె హస్తసం
   జ్ఞాదరలీల రత్నఖచితాభరణంబులు ఘల్లుఘల్లనన్

**క్రింది పద్యాలలో ఒక దానిని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి** **4 మార్కులు**

2. తనచూపంబుధి మీద ………….. లంఘించుచోన్. (లేదా)
   కరిరాజున్ బిసతంతు ……………సుధాధారానుకారోక్తులన్

**క్రింది పరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు ఒక వాక్యములో జవాబిమ్ము** **4 ×1 =4 మార్కులు**

పవనజ జంఘాసంభవ
పవనము వడి గడలిబాయవడ నడచి మహా
వివరమునకుం జొరంబడి
పవనాశనకోటి నాశపరచి గమించెన్

ప్రశ్నలు.

3. పై పద్యంలో హనుమంతుడు అనే అర్థం వచ్చే పదమేది?
4. హనుమంతుడి పిక్కలనుండి పుట్టిన గాలి దేనిని చీల్చింది?
5. పాతాళంలో నివశించేవేవి?
6. ఈ పద్యం ఆధారంగా ఒక ప్రశ్నను తయారు చేయండి.

**క్రింది ప్రశ్నలకు నాలుగు వాక్యాలలో సమాధానం రాయండి.** **3 ×2 =6**

7. భిక్ష పాఠ్యభాగ కవి పరిచయం రాయండి.
8. స్త్రీలకు జరిగిన అన్యాయాలను గురించి కొందరు మహిళామణులు ఏమన్నారో తెల్పండి?
9. గోరంత దీపాలు పాఠ్యభాగ నేపథ్యాన్ని రాయండి?

**క్రింది ప్రశ్నలలో ఒక దానికి 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి** **1 ×4 =4**

10. ఆదిమదశ నుండి ఆధునిక దశవరకు మనిషిచేసిన ప్రయాణంలో కళలకు, కవితలకు గల ప్రాధాన్యాన్ని వివరించండి. (లేదా)
    చిత్రగ్రీవాన్ని గురించి మీసొంతమాటల్లో వివరించండి.

**క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా సమాధానాలు రాయండి.** **6 ×1/2 =3**

11. ఈ <u>వర్షము</u> లో <u>వర్షము</u>లు బాగా కురిశాయి – గీతగీచిన పదాలకు నానార్థాలు రాయండి.
12. శరీరం <u>రుగ్మత</u>లకు గురికాకుండా చూసుకోవాలి. – గీత గీచిన పదానికి పర్యాయ పదాలు రాయండి.
13. **<u>“సర్వభూతాల పట్ల స్నేహభావం కలవాడు“</u>** – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని రాయండి.
14. ఆనకట్టల నుండి నీటిని <u>కాలువ</u>ల ద్వారా పొలాలకు మళ్ళిస్తారు. – గీత గీసిన పదానికి ప్రకృతి గుర్తించి విడిగా రాయండి.
    అ) కలువ ఆ) కులము ఇ)కుల్య
15. <u>జగజ్జనని</u> పార్వతి వ్యాసుని సున్నితంగా మందలించింది. – గీత గీచిన సంధి పదాన్ని విడదీయండి.
16. ప్రతిదినము శ్రద్ధాసక్తులతో చదివితే మంచి ఫలితాలు వస్తాయి – ఈ వాక్యంలో అవ్యయీభావ సమాసానికి
    చెందిన పదాన్ని గుర్తించి రాయండి.